


రాయని స్పిన్‌టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్	మిట్టపల్లి స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్	శ్రీ వెంకట లక్ష్మీ నరసింహ స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్
నందివర్ధన టెక్స్‌టైల్ మిల్స్ లిమిటెడ్	శ్రీ ధనలక్ష్మీ కాటన్ & రైస్‌మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్	వీరా అసోసియేట్స్ & కె.కె. స్పిన్ టెక్స్
కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్	శ్రీవెన్ స్పిన్‌కాట్ ప్రైవేట్ లిమిటెడ్	రమ్య స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్

రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థతో హిందూ మేనేజ్‌మెంట్ కళాశాల ఒప్పందం



గుంటూరు ఎడ్యుకేషన్: ఎంబీఏ, ఎంబీఏ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు మెరుగైన ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పించేందుకు వైజాగ్‌లోని ఎంఎస్ఎల్ రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు హిందూ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీ రమణ తెలిపారు. అమరావతి రోడ్డులోని కళాశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న పునరుత్పాదకత శక్తి, దాని ప్రాముఖ్యత సామాన్యులకు అందడం లేదన్నారు. పునరుత్పాదక శక్తి గురించి విషయ పరిజ్ఞానం కలిగించడంలో ఇంటర్న్‌షిప్‌లు ఉపయోగపడతాయని తెలిపారు. ఎంఎస్ఎల్ సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ డాక్టర్ సూరంపూడి వీరభద్రరావు మాట్లాడుతూ వనరులతో ఉత్పత్తి చేస్తున్న శక్తి, వనరుల కొరతను దృష్టిలో ఉంచుకుని సామాన్యుల దరికి చేర్చే ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. అనంతరం అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి వి. చక్రవర్తి, సహాయాచార్యులు డి. కళ్యాణి, సీహెచ్. వైష్ణవి, ఏ. బాజీబాబు, వి. అభిలాష్, బి. అనిత, ఎస్. మణికంఠ, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూళ్లకు కాపలాదారుల నియామకంపై హర్షం

గుంటూరు ఎడ్యుకేషన్: నాడు-నేడు ద్వారా ఆధునీకరించిన పాఠశాలల్లో రాత్రి వేళల్లో కాపలాదారుల్ని నియమించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడంపై వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై. థామస్‌రెడ్డి, ఎస్. ప్రేమ్‌సాగర్, మైనార్టీ ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇషాక్, షబ్బీర్ సోమవారం వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన విలువైన సామగ్రిని రక్షణ కల్పించేందుకు నెలకు రూ. ఆరు వేల వేతనంపై కాపలాదారుల్ని నియమించేందుకు జీవో విడుదల చేయడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.

భాగవత తత్త్వ వైభవం గ్రంథావిష్కరణ



పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సంస్కృత పండితుడు ముళ్లపూడి సత్యనారాయణశాస్త్రి రచించిన భాగవత తత్త్వ వైభవం గ్రంథాన్ని సోమవారం ఆవిష్కరించారు. సంస్కృత పండితుడు ఉయ్యూరు లక్ష్మీనరసింహారావు సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్కృత పండితుడు అన్నదానం వేంకట సుబ్రహ్మణ్యం గ్రంథాన్ని ఆవిష్కరించారు. సంస్కృత పండితుడు నిష్టల సుబ్రహ్మణ్యశాస్త్రి గ్రంథ సమీక్ష చేశారు. సభలో ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, సాహితీవేత్తలు మైనేని నాగభూషణం, చిలుమూరు రామలింగేశ్వరరావు పాల్గొన్నారు. రచయిత ముళ్లపూడి సత్యనారాయణ శాస్త్రిని ఘనంగా సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో చండీ హోమం




పాత గుంటూరు: మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో సోమవారం చండీ హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు 13 మంది వేదపండితుల ఆధ్వర్యంలో శివునికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, మహాగణపతి, రుద్ర, చండీ హోమాలు నిర్వహించి అనంతరం పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

గుంటూరు ఈస్ట్: మహిళ అదృశ్యంపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. శారదా కాలనీలో నివసించే ఓ కుటుంబానికి చెందిన మహిళ ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ కోసం వెతికిన కుటుంబ సభ్యులు కనిపించకుండా పోయినట్లు నిర్ధారించుకుని సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.







శతమానం భవతి శతాయుహాయు:
పురుషశ్శతేంద్రియఆయుష్యేవేంద్రియేప్రతితిష్టతి...
మా ఆత్మీయులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ మద్దాళి గిరిధరరావు (గిరి) గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
ఆత్మకూరి నాగేశ్వరరావు
చీతిరాల సోమశేఖర్
కాకుమాను మాధవరావు
కనిగల్పుల కాశినాథ్‌బాబు
కొత్తూరి అశోక్‌కుమార్
తెల్లాకుల లక్ష్మీగురుప్రసాద్
నాళం మల్లిఖార్జునరావు
ది మెటల్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
సెక్రటరీ : తెల్లాకుల లక్ష్మీ గురు ప్రసాద్ గౌ॥ అధ్యక్షులు: భాస్కరుని నరసింహారావు
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానము
సెక్రటరీ : తెల్లాకుల ప్రసాద్ కోశాధికారి : పెనుగొండ వెంకట శ్రీనివాసరావు
కనిగల్పుల కృష్ణమోహన్
భారత్ స్టీల్స్, గుంటూరు
కుప్పం వెంకట ప్రసాద్ (సారిక)
కె.కె. స్పిన్‌టెక్స్ & చీరా అసోసియేట్స్
భాస్కర్ గుడిపాటి
పర్రిపాటి పద్మజ
నేరెళ్ళ హరిప్రసాద్
పులికొండ శ్రీనివాసరావు
వాసవి క్లబ్స్ ఇంటర్‌నేషనల్ రీజియన్ చైర్ పర్సన్
మద్దు హనుమంతురావు
(హనుమ)
అచ్యుత సురేష్ కుమార్
అచ్యుత సునీల్ కుమార్
భీష్మ కన్‌స్ట్రక్షన్స్
చిట్టిప్రోలు రఘు & బ్రదర్స్
జయలక్ష్మీ బిల్డర్స్
కొలిశెట్టి చిన అంకారావు - మద్దు రామకృష్ణయ్య
శిఖాకొల్లు జ్యూల
మెర్లియన్ ఇంపెక్స్ ప్రై॥లిమిటెడ్
శ్రీ వాసవి కన్యకా కమర్షియల్ కాంప్లెక్స్
వై-జంక్షన్, లాల్‌పురం రోడ్, గుంటూరు
మద్ది కాశీ విశ్వనాథ్
గుంటూరు
వైశ్య వ్యాయామ సంఘం (వాసవి జిమ్ ఎ/సి)
ఆర్.అగ్రహారం, గుంటూరు